# మనం విశాఖపట్నం



అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

శనివారం | 28 | సెప్టెంబర్ | 2024 పేజీలు: 9


## మధురవాడ సబ్ రిజిస్ట్రార్‌గా చక్రపాణి



మధురవాడ సెప్టెంబరు 28 మనం న్యూస్: మధురవాడ సబ్ రిజిస్ట్రార్ భీంపల్లి చక్రపాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్. మోహనరావు పార్వతీపురం బదిలీ కావడంతో ఆయన స్థానంలో చక్రపాణి బాధ్యతలు చేపట్టారు. ఈయన ఐజీ ఆఫీసు నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. కక్షి దారులకు మరింత మెరుగైన సేవలు అందంచడమే ద్యేయంగా పనిచేస్తామన్నారు.

## ప్రజలే మా కళ్ళు, చెవులు

**నగర పోలీస్ కమిషనర్ సంఖబ్రత బాగ్చి**

**పిఎం పాలెం శాంతి భద్రతల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సిపి**

**సమస్యాత్మక ప్రాంతాలపై ప్రేత్యేక దృష్టి**

**రాష్ట్రంలో మొదటిసారిగా ఎన్సిబి పై పోలీసులకు శిక్షణ తరగతులు**

**ప్రతి స్టేషన్ కి ఒక స్లీపర్ డాగ్, గంజాయి టెస్టింగ్ కిట్**




మధురవాడ సెప్టెంబరు 28 మనం న్యూస్ : పిఎం పాలెం శాంతి భద్రతల పోలీస్ స్టేషన్ను నగర సిపి సంఖబ్రత బాగ్చిశుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర తనిఖీల్లో భాగంగా పీఎం పాలెం లా అండ్ ఆర్డర్ స్టేషన్లో తనిఖీలు చేపట్టరన్నారు. అన్ని కేసులను పరిశీలించి వాటిపై ఆరా తీశారు. అదే మాదిరిగా పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చాలా సమస్య ఆత్మక ప్రాంతాలున్నాయన్నారు. గతంలో నాలుగు బీట్ రౌండ్స్ ఉండేవని వాటిలో పురోగతి తీసుకొస్తూ వాటికి అదనంగా ఏపీ ఎస్పీ ఫోర్స్ ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా రక్షక వెహికల్ పేట్రోలింగ్ టీం ఏపీ ఎస్పీ టీం లతో కలిపి మొత్తంగా 8 టీంలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. నిరంతరం వాటి పనితీరును హెడ్ క్వార్టర్స్ ద్వారా పరిశీలిస్తున్నామన్నారు. సిపి గా బాధ్యతలు చేపట్టినప్పుడు పీఎం పాలెం నుండి చాలా ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయన్నారు. బీట్ రౌండ్స్ బృందాలను పెంచిన తర్వాత పీఎం పాలెం లో గల సమస్యాత్మక ప్రాంతాల నుండి ఫిర్యాదులు తగ్గాయన్నారు. పీఎం పాలెం పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ట్రాఫిక్కు ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయి. దానికి నివారణ కొరకు అధికారులకు నిరంతరం సూచనలు సలహాలు ఇస్తున్నామన్నారు. ఇది చాలా విస్తరణ గల ప్రాంతం కనుక నేరాలు ఎక్కువగా జరుగుతాయి అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ..మిగతా 2లో

### మూడు శాఖల జాయింట్ ఆపరేషన్..

## ఒక్క కేసైనా నమోదు చేయరేమి?

**అటవీశాఖ, మత్స్యశాఖ, పోలీస్ అధికారుల ఉరుకులు పరుగులు**

**నిద్రలో ఉన్న ఇరిగేషన్ అధికారులు**

(మనం న్యూస్ ఎఫెక్ట్)



అల్లూరి జిల్లా దేవీపట్నం సెప్టెంబర్ 27 (మనం న్యూస్): అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలంలో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల 44 గ్రామాల గిరిజన మత్స్యకారులు. వీరిలో కొన్ని మత్స్యకార కుటుంబాలు చేపల వేటపై ఆధార పడుతున్నారు. నిర్వాసిత ప్రజల సంపదను కొంతమంది స్థానికుల అండదండలతో స్థానికేతర్లు కొల్లగొడుతున్నారు అనేది ప్రధానమైనటువంటి అంశం.

గోదావరి గర్భంలో వీరవరం, దండంగి, దేవిపట్నం నిర్వాసిత గ్రామాల్ని అడ్డాగా స్థావరాన్ని ఏర్పాటు చేసుకుని మైదాన ప్రాంతాల నుండి వచ్చిన లోవ కింగ్ అనే స్థానికేతర వ్యక్తి. ఏజెన్సీ ఏరియాలో కొంత మంది వేటగాళ్లను కూలీలుగా ఏర్పాటు చేసుకొని చీరమేను అలివి వలలతో వేటాడి గోదావరి గర్భంలో గల సీడు- ఫీడు ను వేట ద్వారా బంధిస్తున్నాడు. ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ..మిగతా 2లో

## కొత్తూరు పంచాయితీ సమస్యల ప్రక్షాళనకు శ్రీకారం



**తరచూ జోరుగా పారిశుధ్యం, డ్రైనేజి, వీధి లైట్లు తదితర సమస్యలు పరిష్కరం**

**రాత్రి, పగలు తేడా లేకుండా సమస్యలును జల్లెడ పడుతున్న సర్పంచ్, మెంబర్లు**

**ఉత్సాహం గా ముందుకు దూసుకుపోతూ అలుపెరగని పోరాటం చేస్తున్న పాలకవర్గం**

**సమస్యలు కు ఎదురెల్లుతూ సత్వర పరిస్కారరానికి ప్రణాళికలు**

**ఫిర్యాదు లు పై తక్షణమే స్పందిస్తున్న వైనం.. అభినందిస్తున్న స్థానిక ప్రజలు**

2

## లోకేష్‌ను కలిసిన యువ నాయకులు సాయి కుమార్



భీమునిపట్నం, సెప్టెంబర్ 27, మనం న్యూస్: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మండలం లోని టి. నగర పాలెం పంచాయతీ తెలుగు యువత అధ్యక్షులు పోతిన సాయి కుమార్ మర్యాదపూర్వకం గా కలిశారు. లోకేష్ విశాఖపట్నం విచ్చేసిన సందర్బంగా పార్టీ కార్యాలయం లో లోకేష్ ను కలిసిన సాయి పార్టీ తమ గ్రామంలో టీడీపీ చేస్తున్న కార్యక్రమాలు వివరించారు.

మూడు శాఖల జాయింట్ ఆపరేషన్..

# ఒక్క కేసైనా నమోదు చేయరేమి?

మొదటి పేజీ తరువాయి...

దొంగతనంగా అతి విలువైన ఔషధ విలువలు కలిగిన లక్షలాది రూపాయల విలువైన పెద్ద పరిగెలు, వాలుగలు, జల్లలు, వంజులు, చేరమీను, చిన్న రొయ్య, నల్ల గండుమీను, ఉల్లింకలు (స్మగ్లింగ్) ఎగుమతి చేస్తున్నాడు. టన్నులకొద్దీ బొలెరో వ్యాన్లపై ఐస్ బాక్స్ లలో ఇతర రాష్ట్రాలకు దేశాలకు ఎగుమతి చేస్తూ కోట్లాది రూపాయల సంపదను కొల్లగొడుతున్నాడు. పీసా చట్ట ప్రకారం గిరిజన ప్రాంత పంచాయతీలకు చెందకుండా మైదాన ప్రాంత గిరిజనేతరులకు, వ్యాపారులు, అంతర్రాష్ట్ర వేటగాళ్లు దోచుకుపోతున్న మత్స్యశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనేది స్థానికుల ఆవేదన. గురువారం ఉదయం ఫారెస్ట్, మత్స్యశాఖ అధికారులు పోలీసులతో కలిసి మూకుమ్మడి దాడి చేసి కొన్ని బోట్లను లోవరాజు అనే వ్యక్తికి సంబంధించిన ఒక టాటా మ్యాజిక్ పైన రెండు బోట్లు వలలతో ఉన్న వ్యాన్ ను స్వాధీనం చేసుకున్నారు. కనీసం కేసు నమోదు చేయకుండా వదిలేయడంపై సర్వత్ర అనుమానం వ్యక్తం అవుతుంది.

(వార్త మెయిన్ లో కూడా చూడగలరు)



## మండల తెదేపా నాయకులు గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

కసింకోట సెప్టెంబర్ 27 (మనం న్యూస్ ):-నియోజకవర్గం లోని కసింకోట మండలం ఏనుగు తుని గ్రామంలో ప్రజల ఇబ్బందులను గ్రహించి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గొంతిని చిరంజీవి ఆధ్వర్యంలో మెడికొవర్ హాస్పిటల్ వారిచే ఉచిత మెగా హెల్త్ చెకప్ క్యాంప్ డాక్టర్ జె సాయి చందు,డాక్టర్ ఎం ఎస్ ఎల్ రాజు పర్యవేక్షణలో శుక్రవారం మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు .ఈ మెడికల్ క్యాంపులో కళ్ళు, గుండె, బి పి ,షుగరు, కాళ్ల నొప్పులు ఒళ్ళు నొప్పులు, జ్వరము, జలుబు, దగ్గు, తెల్ల మచ్చలు మరియు అన్ని రకాల వ్యాధులను చెక్ చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల నూకునాయుడు, ఉప్పులూరి అప్పలనాయుడు, మలసాల నానాజీ, అందే సన్యాసిరావు, అందే రమణ, పాల సంఘం అధ్యక్షులు బండా చిట్టిబాబు, మారిశెట్టి సత్యనారాయణ, నిమ్మదాల నూకు నాయుడు, మారిశెట్టి ప్రకాష్, మారిశెట్టి కన్నారావు, సేనాపతి మాణిక్యం, యాదగిరి అప్పలనాయుడు,మారిసెట్టి నాగేశ్వరరావు మరియు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజలే మా కళ్ళు, చెవులు

మొదటి పేజీ తరువాయి...

క్రైమ్ సిబ్బంది బిట్స్ ను పెంచుకొస్తున్నామన్నారు. ప్రతి సిసి కెమెరాలు, లైట్లు,ఏర్పాటు చేస్తూ, ప్రజల్లో కూడా అవగాహన సదస్సులు నిర్వహిస్తూ వారి సహకారం కూడా లభిస్తుండడంతో నేరస్థులను త్వరగా అదుపులో తీసుకుంటున్నాం. ప్రస్తుతం విద్యార్థుల్లో చైతన్యం నిమిత్తం కొరకు అవగాహన సదస్సులు తీసుకొస్తున్నామన్నారు. భగవంతుడు ఇచ్చిన మానవ జీవితం గొప్ప వరమని దానిని విద్యార్థులు చిన్న చిన్న బాధలకు లోనై ప్రాణాలను తీసుకోవడం సరికాదన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్లు స్ట్రెంత్ ఇస్ లైఫ్ వీక్నెస్ ఇస్ డెత్ మహనీయుల మాటలను గుర్తు చేసుకోవాలన్నారు. సెప్టెంబర్ నెల నుండి అమలు చేసిన నిబంధనలు మేరకు నగరంలో హెల్మెట్ ధరించడం దాదాపుగా 50శాతం మెరుగుపడిందన్నారు. ఇప్పటికే రెండు పైలట్ ప్రాజెక్టులు పూర్తి చేసామన్నారు. ఎ ఐ డ్రీవెన్ పేరిట మరొక పైలట్ ప్రాజెక్టును వారం రోజుల్లో తీసుకొస్తామన్నారు. దీని ద్వారా ట్రాఫిక్ కూడలి వద్ద ఏ ఎన్ పి ఆర్ సీసీ కెమెరాలు ద్వారా హెల్మెట్



ధరించలేని వాహనదారులకు ఈ చలనలు విధించబడతాయన్నారు. త్వరలో నగరం మొత్తం ఈ నిబంధన అనుసరించబడుతుందన్నారు. దీనివలన ప్రజలలో భద్రతపరమైన ప్రయాణంతో రోడ్డు ప్రమాదాలకు అరికట్టవచ్చున్నారు. దీనికి ప్రజలందరూ సహకరించాలన్నారు. గంజాయి పై ఉక్కు పాదం మోపుతున్నామన్నారు. ప్రస్తుతం రెండు స్లీపర్ డాగ్స్ ఉన్నాయని అదనంగా మరో ఎనిమిది స్లీపర్ డాగ్స్కు శిక్షణ ఇచ్చి ప్రతి స్టేషన్ కి ఒక స్లీపర్ డాగ్ ను ఇస్తామన్నారు. అదేవిధంగా నార్కోటిక్ పరీక్షల నిమిత్తం కేవలం రెండు పరీక్ష కిట్లు మాత్రమే ఉన్నాయి అన్నారు. వాటికి అదనంగా మరో ఐదు కిట్లను తెప్పించి గంజాయి ఎక్కువగా చలామణి అవుతున్న స్టేషన్ పరిధిలో ఈ కిట్లు అందిస్తామన్నారు. అంతేకాకుండా మొదటిసారిగా మన రాష్ట్రంలో ఎన్సీబీ నుండి శిక్షణ ఇచ్చేందుకు బొంబాయి నుండి నార్కోటిక్ మేధావులను తీసుకొచ్చి నగరంలో ఉన్న పోలీసులు అందరికీ వాటిపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. గంజాయి పై ఉక్కు పాదం మోపడంలో పోలీసులకు ప్రజలే మా కళ్ళు చెవులు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నార్త్ డివిజన్ ఏసిపి ఎస్ అప్పలరాజు, సీఐ. జి బాలకృష్ణ, ఎస్సైలు సురేష్, సునీత,భాస్కర్ లు పాల్గొన్నారు.

# కొత్తూరు పంచాయితీ సమస్యల ప్రక్షాళనకు శ్రీకారం

**తరచూ జోరుగా పారిశుద్ధ్యం, డ్రైనేజి, వీధి లైట్లు తదితర సమస్యలు పరిష్కరం**

**రాత్రి, పగలు తేడా లేకుండా సమస్యలు ను జల్లెడ పడుతున్న సర్పంచ్, మెంబర్లు ఉత్సాహం గా ముందుకు దూసుకుపోతూ అలుపెరగని పోరాటం చేస్తున్న పాలకవర్గం సమస్యలుకు ఎదురెల్లుతూ సత్వర పరిస్కారరానికి ప్రణాళికలు ఫిర్యాదు లు పై తక్షణమే స్పందిస్తున్న వైనం...**

**అభినందిస్తున్న స్థానిక ప్రజలు**





అనకాపల్లి, సెప్టెంబర్ 27 (మనం ప్రతినిధి):-మండలంలోని కొత్తూరు మేజర్ పంచాయితీ సమస్యలు ప్రక్షాళన కు పాలక వర్గం శ్రీకారం చుట్టారు. ప్రతి రోజు తరచూ జోరుగా పారిశుధ్య%శీ%, డ్రైనేజి, వీధి లైట్లు తదితర సమస్యలు ను పంచాయతీ ఈఓ సహకారం తో పరిష్కరిస్తున్నారు. పంచాయితీ లో రామాపురం, బిఆర్టి కాలనీ, సాయి నగర్, ఎన్జీఓ సు కాలనీ, కొత్తూరు, శారదానగర్, దేవీనగర్, ప్రాంతాల్లో ప్రతి రోజు రాత్రి, పగలు తేడా లేకుండా సమస్యలు ను గుర్తిస్తూ పంచాయితీ పాలక వర్గం సర్పంచ్, వార్డు మెంబర్లు, పంచాయితీ ఈఓ జల్లెడ పడుతున్నారు. సమస్యలు కు ఎదురెల్లుతూ సత్వర పరిస్కారరానికి ప్రణాళికలు ఎప్పటికప్పుడు సిద్ధం చేసుకొని పంచాయితీ కార్యాలయానికి, పత్రిక లలో వస్తున్న కధానాలకు పాలక వర్గం ఫిర్యాదు లు పై తక్షణమే స్పందిస్తు అలుపెరగని పోరాటం పాలకవర్గం సభ్యులు ఉత్సాహం గా ముందుకు దూసుకుపోతున్నారు. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశాలు మేరకు అనకాపల్లి జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ రాంకీ ఆధ్వర్యములో రామాపురానికి వెళ్లే కొత్తూరు ఫ్లే ఓవర్ బ్రిడ్జి పై గొయ్యలు ను ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోక పోవడం తో పాలక వర్గం, వార్డు మెంబర్లు ఈ రోడ్డులో ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి వెంటనే మట్టి, రాళ్లు కలిపి గోతులకు తాత్కాలిక మరమ్మతులు చేసి వాహన దారులకు ఊరట నిచ్చారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు కు నీట మునిగిపోయిన సాయినగర్ లో పంచాయతీ సర్పంచ్ లక్ష్మి ప్రసన్న వరాహలబాబు పాలక వర్గం సభ్యులుకూటమి నాయకులు కలసి తక్షణమే జేసీబీ తో పూడికలు తొలగించి సాయినగర్ వాసుల కు ఇబ్బందులు లేకుండా సమస్య ను ప్రక్షాళన చేశారు. దీనికి నిదర్శనం మనం దినపత్రిక పత్రిక లో వచ్చిన కొత్తూరు విలేజ్ హెల్త్ క్లినిక్ ఆరోగ్యానికి కేంద్రమా? అనారోగ్యలకు కేంద్రమా? కథనానికి జిల్లా పంచాయితీ అధికారిణి ఆదేశాలు తో హెల్త్ క్లినిక్ వద్ద అపారశుద్యం లేకుండా గత రెండు నెలలు గా పరిశుభ్రమైన వాతావరణం, డ్రైనేజి కాలువల్లో పూడికలు తొలగించి పరిశుభ్ర వాతావరణం కల్పించారు. అలాగే కొత్తూరు మెయిన్ రోడ్డు పైన తిష్ట వేసుకొని కూర్చున్న అపారశుధ్యం కథనానికి




డీపీవో ఆదేశాలు తో శారదానగర్ 5,6,7,8,12 వ వీధుల్లో ఎత్తకుండా వదిలేస్తున్న చెత్తను తక్షణమే తొలగించి ఇప్పుడు ఆ స్థానాల్లో చెత్త వేయడానికి వరలు డస్ట్ బిన్ లు గా ఏర్పాటు చేశారు. అలాగే నిన్న కొత్తూరు పంచాయతీ లో ఎన్నో రోజులు నుండి రామాలయం దగ్గర అంగన్వాడీ పక్కన డ్రైనేజి సమస్య తో అక్కడ నివసిస్తన్న కుటుంబాలు ఇబ్బంది పడుతున్న సమస్య ను పంచాయతీ సర్పంచ్, పాలక వర్గం సభ్యులు ఈ సమస్య లేకుండా శాశ్వతం గా పరిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో కొత్తూరు పంచాయితీ సర్పంచ్ సప్పారపు లక్ష్మీ ప్రసన్న వరహాలబాబు, వార్డు మెంబర్స్ పందల శ్రీనివాస రావు, తాడి చక్రవర్తి, మోసురి నరసింగరావు, కూటమి నాయకులు చురుకైనా పాత్ర పోసిస్తూ రాత్రి, పగలు తేడా లేకుండా సమస్యలు ను జల్లెడ పడుతూ సర్పంచ్, మెంబర్లు ఉత్సాహం గా ముందుకు దూసుకుపోతూ అలుపెరగని పోరాటం చేస్తున్న పంచాయితీ పాలకవర్గం సమస్యలు కు ఎదురేల్లుతూ ప్రజలు ఫిర్యాదు లు పై తక్షణమే స్పందిస్తు సత్వర పరిస్కారరానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ప్రజా సమస్యలు పై గతంలో లేని విధంగా కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టడం తో కొత్తూరు పంచాయితీ సమస్యలు ప్రక్షాళన కు శ్రీకారం చుట్టి సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తూ తమదైన మార్క్ ను చూపిస్తూ ప్రజలు మన్ననలు పొందుతున్న పంచాయితీ పాలకవర్గ%శీ% కొత్తూరు పంచాయితీ సర్పంచ్ సప్పారపు లక్ష్మీ ప్రసన్న వరహాలబాబు, వార్డు మెంబర్స్ పందల శ్రీనివాస రావు, తాడి చక్రవర్తి, మోసురి నరసింగరావు, కూటమి నాయకులు ను స్థానిక పంచాయతీ ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

# అవంతిలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు




తగరపువలస, సెప్టెంబర్ 27, మనం న్యూస్: తగరపువలస అవంతి ఇంజనీరింగ్ నాక్ ఏ ప్లస్, స్వయంప్రతిపత్తి కలిగిన కళాశాలలో శుక్రవారం ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. విద్యార్థులు ఉప్పొంగిన ఉత్సాహంతో ప్రెషర్స్ డే వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, కళాశాలల చైర్మన్ అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అందుకోగలమని, అలాగే ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. తోటి విద్యార్థులుతో మంచి స్నేహబంధం ఏర్పాటు చేసుకొని ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పై దృష్టి పెట్టాలిని హితువు పలికారు. అలాగే సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గనిర్దేశాలుగా ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథి ప్రో. డా. జి. జయ సుమ, రిజిస్ట్రార్, జె.ఎన్.టి.యు – జి.వి., విజయనగరం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్ పై దృష్టి పెట్టాలని, చెడు వ్యసనాలకు దూరంగా, మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకొని ఎంతో మందికి ఆదర్శంగా ఉండాలని అలాగే కష్టపడేతత్వం ఉండాలని అభిప్రాయ పడ్డారు. ప్రస్తుత ప్రపంచములో అభివృద్ధికి అనుగుణంగా కంప్యూటర్ రంగంలో అధునాతన కోర్సులు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, ఇంటర్నెట్ అఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో ఉద్యోగ అవకాశములు ఎక్కువుగా ఉన్నాయని వాటిని అంది పుచ్చుకోవాలని విధ్యార్థులకు ఉపదేశించారు. మరో ముఖ్య అతిధి జి.వి.మనోజ్ కుమార్ ఎన్.ఎస్.టి.ఎల్. ఎడిషనల్ డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో మంచి ఆలోచనలు కలిగి ఉజ్వల భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేసారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని నిరంతరం శ్రమించాలని సూచించారు. విద్యార్థులుకు షీల్డులను, ప్రశంసా పత్రాలను అందచేశారు. విద్యార్థులు చేసిన నృత్యాలను, కేరింతలును చూసి సంతోషం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమములో కృష్ణ చైతన్య భాసురు, వైస్ ప్రెసిడెంట్, ఇన్స్పిరెడ్జ ఐ.టి. సొల్యూషన్స్, కళాశాల వైస్ ప్రెసిడెంట్ ముత్తంశెట్టి శివ నందీష్, ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ, డైరెక్టర్ డా. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.







# అక్రమంగా తరలిస్తున్న 860 కిలోల గంజాయి పట్టివేత

## బొలెరో, ద్విచక్ర వాహనం సీజ్ వ్యక్తి అరెస్ట్

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 27 (మనం న్యూస్): అక్రమంగా తరలిస్తున్న 860 కిలోల గంజాయిని అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు పోలీసులు గురువారం సాయంత్రం పట్టుకున్నారు. ఈ సందర్భంగా పాడేరు ఏ ఎస్ పి కె.దిరాజ్ మీడియాతో మాట్లాడుతూ.. మండలంలో మారుమూల వనగుమ్మ పంచాయతీలో గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న విశ్వాసనీయ సమాచారం మేరకు ముంచంగిపుట్టు ఎస్సై, సిబ్బంది వనుగుమ్మ పంచాయితీ ఆసరాడ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఒక ద్విచక్ర వాహనంతో పాటు వెనకాల వస్తున్న బొలెరో వాహనాన్ని ఆపగా పోలీస్ పార్టీని చూసి బొలెరో లో ఉన్న ఇద్దరు వ్యక్తులు పారిపోయారని అన్నారు. దీంతో ద్విచక్ర వాహనం నడుపుతూ పైలట్ వ్యవహరిస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారని, సదరు బొలెరో ను పరిశీలించగా 43 మూటలలో 860 కిలోల గంజాయి ఉన్నట్టు గుర్తించి గంజాయి అక్రమ చేస్తున్న బొలెరో,ద్విచక్ర వాహనం సీజ్ చేసి వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. తప్పించుకున్న ఇద్దరు వ్యక్తులను కూడా త్వరలోనే పట్టుకుంటామని అన్నారు. ఎవరైనా గంజాయి సాగు చేయడం, రవాణా చేయడం, అమ్మడం చేస్తే వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని అన్నారు. జి మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరావు, స్థానిక ఎస్సై రవీంద్ర, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ శివప్రసాద్ సేవలు స్ఫూర్తిదాయకం

## సత్కరించిన కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు

విశాఖపట్నం సెప్టెంబర్ 27 మనం న్యూస్: జీవీఎంసీ జోన్ 4 కమీషన్ ర్ గా శివప్రసాద్ సేవలు వెలకట్టలేనివి అని కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు అన్నారు. నిర్విరామముగా వర్షములు కురుస్తున్న ముంపు ప్రాంతం లో విశేష సేవలు అందించారన్నారు. గతంలో వారు ఎస్ ఎల్ కాలువ లో పూడిక తీసినందుకు ప్రస్తుతం 35 వ వార్డ్ లో ప్రజలు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉన్నారు అని గుర్తు చేశారు. నూతనంగా జోన్ 3 కమీషనర్ గా నియమింపబడడం ఆనందం గా ఉన్నదని అన్నారు. ఈ సందర్భంగా 35 వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు జోన్ 3 కమీషనర్ శివ ప్రసాద్ కి దుస్సాలతో సత్కరించి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు.





# మాకవరం పంచాయతీలో డ్రైనేజీ పూడికతీత, జంగిల్ క్లియరెన్స్

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 27(మనం న్యూస్) మండలంలో మాకవరం పంచాయతీ మాకవరం గ్రామంలో సర్పంచ్ వంతల గంగాధర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమం చేపట్టారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మాకవరం గ్రామంలో 10 సంవత్సరాల నుండి మూసుకుపోయిన డ్రైనేజీ 80 మీటర్లు,కుంబ్రిపడ గ్రామంలో 107 మీటర్లు పూడిక తీయించారు. పంచాయతీలో పలు గ్రామాలలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించి జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి చిన్నన్న, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

## ఎఐసిటిఇ బూట్ క్యాంప్‌లో గీతం విసి



మధురవాడ సెప్టెంబరు 28మనం న్యూస్.... యువతలో విన్నూతన ఆలోచనలు పెట్టుబడిగా పెట్టి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, వైఫల్యాల నుంచి పాఠాలను నేర్చుకోవాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు పేర్కొన్నారు. భారత ప్రభుత్వ విద్యాశాఖ, అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఎఐసిటిఇ)సంయుక్తంగా వాద్వాని ఫౌండేషన్ సహకారంతో గీతం వేధికగా గత ఐదు రోజులుగా నిర్వహించిన "ఇన్నోవేషన్, డిజైన్, ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ (ఐడిఇ)" బూట్ క్యాంప్ ముగింపు సభలో శుక్రవారం నాడు ఆయన పాల్గొన్నారు. పారిశ్రామిక వేత్తలుగా మారాలనుకునేవారికి సవాళ్ళను ఎదుర్కొనే ధైర్యం, ఓపిక, కష్టపడేతత్వం అవసరమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యూనికార్న్ పరిశ్రమలు స్థాపించిన వారందరు యువతరం అని ఆయన పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం సహితం యువత ఆలోచనలను ప్రోత్సహించడానికి స్టార్టప్‌లకు నిధులు కేటాయిస్తోందని తెలిపారు. ఎఐసిటిఇ దక్షిణ ప్రాంత ఇండోవేషన్ అధికారి భీమారెడ్డి మాట్టాడుతూ గీతం సహ దేశంలోని 9 ఉన్నత విశ్వవిద్యాలయాలలో బూట్ క్యాంప్‌లు నిర్వహించినట్లు వెల్లడిరచారు. గీతం బూట్ క్యాంప్‌లో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎంపిక చేసిన 233 మంది విద్యార్థులు, 14 మంది ఫ్యాకల్టీ మెంటార్స్ ఈ శిభిరానికి హజరయ్యారని తెలిపారు. యువతలో వచ్చే ఆలోచనలను స్టార్టప్‌ల దిశగా ఏవిధంగా మలచకోవచ్చో నిపుణుల ద్వారా అవగాహన కలిగించామన్నారు. కాగా ఈ శిభిరానికి హజరైన విద్యార్థి బృందాలకు గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు సర్టిఫికేట్‌లను అందజేశారు.

## ఇకపై "ఎంజిఎం"పేరుతో సెవెన్ హిల్స్ అధునాతన సేవలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 27 మనం న్యూస్: ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థల్లో ఒకటైన ఎంజీఎం హెల్త్ కేర్ సేవలు వినియోగిస్తూ ఎంజీఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్ గా సేవలు అందించనున్నట్లు ఎంజీఎం హెల్త్ కేర్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత రాజగోపాలన్ తెలిపారు. సిరిపురం స్థానిక హోటల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజగోపాలన్ తో పాటు వింగ్ కమాండర్, సీఈవో ఎంకే బోస్ సమక్షంలో నూతన లోగోని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డూయింగ్ మోర్ బెటర్ అనే నినాదంతో సెవెన్ హిల్స్ హాస్పిటల్ వారసత్వాన్ని కొనసాగించేందుకు ఎంజీఎం హెల్త్ కేర్ గా నామకరణం జరిగిందన్నారు. దశాబ్దాలుగా విశాఖలో సేవలందిస్తున్న సెవెన్ హిల్స్ సంస్థ స్ఫూర్తిని పాటిస్తూ ఎంజీఎం నైపుణ్యంతో అధునాతన చికిత్సలు ఆధునిక వైద్య సాంకేతిక విధానంతో మెరుగుపరచడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. పునర్వ్యవస్థీకరించిన ఎంజీఎం సెవెన్ హిల్స్ అదునాతన క్రిటికల్ కేర్ యూనిట్లు, ఇంటెన్స్ కేర్ యూనిట్లు తోపాటు మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు కలిగి ఉన్నాయన్నారు. అలాగే వంద మందికి పైగా వైద్యులు 700 మంది ఆరోగ్య సంరక్షణ నిపుణులతో సేవలలో క్లిష్టమైన వైద్య పరిస్థితిలను సైతం అధికమించి సమగ్రమైన సంరక్షణ సేవలో అందిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

## మాజీ వైస్ ఛాన్స్ లర్ ప్రసాద్ రెడ్డి పై మంత్రి లోకేష్ కు ప్రొఫెసర్ కోటి జాన్ ఫిర్యాదు



విశాఖపట్నం సెప్టెంబర్ 27 మనం న్యూస్: ఆంధ్ర యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్స్ లర్ పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి అక్రమాల ఆరోపణలకు సంబంధించిన కంప్లైంట్ పుస్తకాన్ని ప్రొఫెసర్ కోటి జాన్ సిద్ధం చేశారు. వైస్ ఛాన్స్ లర్ పై జ్యూడిషల్ ఎంక్వయిరీ జరిపించి తగుచర్యలు తీసుకోవాలని విద్యా శాఖమంత్రి నారా లోకేష్ కి వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోటి.జాన్, తదితరులు మంంత్ర లోకేష్ కు ప్రసాద్ రెడ్డి పై పుస్తకం రూపంలో ఫిర్యాదు చేశారు.

# అల్లిపురం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం



విశాఖపట్నం సెప్టెంబర్ 27 మనం న్యూస్: అల్లిపురం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం జరిగింది .

ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జే అచ్యుతరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్ మాట్లాడుతూ అనేక త్యాగాలతో, ప్రాణాలర్పించి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రవేటిపరం కానివ్వమని, సెయిల్ విలీనం చేయాలని, సొంత గనులు కేటాయించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మరొకసారి ఆంధ్ర రాష్ట్రంలో కార్మిక వర్గం ఇతర ప్రజా సంఘాలను కలుపుకొని పోరాటానికి సన్నిద్ధమవుతుందని, దీనిలో భాగంగా అక్టోబర్ 1, 2, 3 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిరాహార దీక్షలు నిర్వహించడానికి నిర్ణయించామని తెలియజేస్తూ అక్టోబర్ 1వ తేదీన యువజన , విద్యార్థులు. అక్టోబర్ 2 తేదీన గాంధీ జయంతి రోజున కేంద్ర కార్మిక సంఘాలు , అక్టోబర్ 3వ తేదీన మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ దీక్షలు జరుగుతాయని తెలియజేశారు . కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంపై కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తూ రాష్ట్రంలో ఏకైక భారీ పరిశ్రమగా ఉన్న విశాఖ స్టీల్ పరిశ్రమను కారు చౌకుగా ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పగించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తూ అనేక ఆటంకాలని ఇప్పటికే సృష్టిస్తున్నారని తెలియజేశారు . రాష్ట్రంలో పాలన సాగిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం, జనసేన రాష్ట్రంలో ఏకైక భారీ పరిశ్రమగా ఉన్న విశాఖ స్టీల్ను ప్రైవేటీపరం కానీయకుండా కాపాడేందుకు పోరాడాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల రాష్ట్ర ప్రజల ముందు దోషులుగా నిలబడ వలసి వస్తుందని తెలియజేశారు. అఖిలపక్షాన్ని వెంటనే ఢిల్లీకి తీసుకొని వెళ్లి స్టీల్ ప్లాంట్ అంశంపై చర్చించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో ఐఎఫ్టియు నాయకులు కే మల్లయ్య, సి ఎఫ్ టి యు ఐ జాతీయ నాయకులు ఎన్ .కనకారావు, ఏ ఐ సి టి యు నాయకులు కే శంకర్రావు, ఏపీ ఎస్ టి యు నాయకులు కే దేవ ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం మన్మధరావు ఉపాధ్యక్షులు ఎస్కే రహిమాన్, సిఐటియు నాయకులు కె కుమార్ మంగళం తదితరులు పాల్గొన్నారు

# అవయవదానం పై అవగాహన




భీమునిపట్నం, సెప్టెంబర్ 27, మనం న్యూస్: అపోహలు వీడి ప్రజలంతా అవయవ దానానికి ముందుకు రావాలని, తద్వారా మరణం తరవాత కూడా నలుగురికీ ఉపయోగపడాలని అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం, సావిత్రిభాయి పూలే ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం భీమిలి సన్ స్కూల్ లో భీమిలి నీడీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో జరిగిన అవయవదానంపై అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మరణించిన తరువాత మన శరీరాన్ని దానం చేయడం వలన మరి కొంత మంది జీవితంలో వెలుగును నింపే అవకాశం ఉందని అన్నారు. ఈ విషయం పై ప్రజల్లో ఉన్న సందేహాలను తీర్చడం కోసం తమ సంస్థ గడచిన కొన్ని సంవత్సరాలుగా కృషి చేస్తోందని చెప్పారు. ఇప్పుడు తమతో భీమిలి నీడీ వెల్ఫేర్ సంస్థ కూడా కలసి రావడంతో భీమిలి పరిసర ప్రాంతాలలో కూడా తమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్తామని ఆమె చెప్పారు. సదస్సులో పాల్గొన్నవారందరికీ అవయవదానం, శరీర దానం గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి నీడీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో శరీర, అవయవ దానంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి రూపొందించిన గోడ పత్రికను డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా భీమిలి నీడీ వెల్ఫేర్ సభ్యులైన వెంపాడ శ్రీనివాసరెడ్డిని అఖిల భారత శరీర అవయవ దాతల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా, శివ దలాయిని జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమిస్తూ గూడూరు సీతామహాలక్ష్మి ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సావిత్రిభాయి పూలే ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సభ్యులు జి. కన్యాకుమారి, ఐ. సురేఖ, భీమిలి నీడీ వెల్ఫేర్ సభ్యులు ముసునూరి సూర్య శ్రీనివాస్, కాళ్ళ సన్నీ, రాజేటి బసవ కృష్ణ మూర్తి, కాకర సురేష్ కుమార్, అరుణ్ కుమార్ మరియు సన్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యత లోపం తో 11 రోజులకే శిధిలమైన పైప్ లైన్ కాంక్రీట్ పనులు

**క్రషర్ బుగ్గి(బూడిద) ఎక్కువ సిమెంట్ తక్కువ తో నిర్మాణం**
**లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం**
**పట్టించుకోని జీవీఎంసీ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు**
**ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు హరినాథ్**

అనకాపల్లి, సెప్టెంబర్ 27 (మనం ప్రతినిధి):- అనకాపల్లి పట్టణంలోని స్థానిక రింగ్ రోడ్ లో పైప్ లైన్ కోసం ఇటీవల దారి పొడవునా గోతులు తీశారు. ఈ గోతులు వలన సుమారు ఆరు నెలలు ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు ఇటీవల 11 రోజులు క్రితం పైప్ లైన్ గోతులు పైన కాంక్రీటు పిక్క సిమెంటు వేసి మా పని పూర్తయిపోయిందని బిల్లు పాస్ చేసుకున్నారు. కానీ పైప్ లైన్ పైన వేసిన సిమెంట్ నాణ్యత లేకపోవడం వల్ల అనకాపల్లి రింగ్ రోడ్డు రైల్వే స్టేషన్ దగ్గర కాంక్రీటు పిక్క సిమెంట్ తో చేసినటువంటి పని నాణ్యత లేకపోవడం వలన 11 రోజులకే పూర్తిగా పాడైపోయింది. ఈ కాంక్రీట్ పని రాత్రి సమయంలో చేసేవారు, ట్రాఫిక్ ఉండదు కదా అందుకని రాత్రి సమయాల్లో చేస్తున్నారేమో ప్రజలు అనుకొనేవారు. ఇప్పుడు అర్ధమవుతుంది. ఆ పనిలో నాణ్యత లేదని సిమెంట్ తక్కువ క్రషర్ బుగ్గి(బూడిద) ఎక్కువ కలిపారని లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయింది. జీవీఎంసీ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని ఈ కాంట్రాక్టర్కు బిల్లు ఇవ్వవద్దని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తుంది. మోసపూరితమైన



కాంట్రాక్టర్లను తరిమికొట్టాలని ఏదైనా వర్క్ జరుగుతున్నప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వలన ఇటువంటివి అవినీతి జరుగుతుంది. ఈ విషయంపై వెంటనే చర్య తీసుకోలేని ఎడల మన అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని కావున తక్షణమే అధికారులు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు హరినాథ్ బాబు కోరుతున్నారు.

# ఎన్టీఆర్ నిజమైన వారసుడు జూనియర్ ఎన్టీఆర్

**ప్రపంచ వ్యాప్తంగా దేవర చిత్రం విడుదల**
**పాటలు, ఫైట్స్ తో పాటు దేవర చిత్రం అత్యద్భుతంగా ఉంది**
**దేవర చిత్రం సంబరాలలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**




విశాఖపట్నం, సెప్టెంబర్ 27 మనం న్యూస్ : నందమూరి తారక రామారావు, జాహ్నవి హీరో హీరోయిన్లు నటించిన దేవర ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది. అమెరికాలోని అత్యున్నత థియేటర్లో ఒకటైన బియాండ్ ఫస్ట్ (లాస్ ఏంజెల్స్) థియేటర్లో దేవర చిత్రాన్ని ఎన్టీఆర్ తిలకించార. ఈ నేపథ్యంలోనే నగరంలోని సంగం శరత్ థియేటర్ ఆవరణలో పండగ వాతావరణం నెలకొంది. గ్రేటర్ విశాఖ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సంబరాలు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ మాట్లాడుతూ.. దేవర తో ఊచకోత... నందమూరి బిడ్డ మజాకా, దివంగత ఎన్టీఆర్ ను పూర్తిస్థాయిలో పుణికి పుచ్చుకున్న ఎన్టీఆర్ కు నటనలో తిరుగు లేదన్నారు. దేవర చిత్రం అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో నిర్మించారని తెలిపారు. చిత్రంలోని పాటలు, పోరాట సన్నివేశాలు అద్భుతంగా వచ్చాయని తెలిపారు. ఐదు భాషలలో నిర్మితమైన చిత్రం తెలుగు సినీ పరిశ్రమ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. విశాఖలో భారీ వర్షం కురుస్తున్నప్పటికీ పెద్ద ఎత్తున అభిమానులు తరలి రావడం అభినందనీయమన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అతి పెద్ద చిత్రం "దేవర"

రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి (కూటమి) ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విడుదలైన




అతిపెద్ద చిత్రం దేవర అని బి.వి.రామ్ తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి హయంలో తెలుగు సినీ పరిశ్రమ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు.

వైయస్ జగన్ తిరుపతి పర్యటనను విరమించుకోవడం మంచిదని బి.వి.రామ్ హితవు

ఈ నేపథ్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరుపతి పర్యటన మానుకోవాలని, అక్కడ సంప్రదాయ వాదులైన భక్తులతో పాటు ఎన్టీఆర్ అభిమానులు కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డిని గట్టిగా వ్యతిరేకించే అవకాశం ఉందన్నారు. ఈ పరిస్థితులలో వైయస్ జగన్ తిరుపతి పర్యటనను విరమించుకోవడం మంచిదని బి.వి.రామ్ హితవు పలికారు.

దేవర చిత్రం విడుదల సంబరాలలో పి.వి.వసంతరావు, పి.లక్ష్మణ చౌదరి, పి.నరసింహ చౌదరి, జై. రామాంజనేయులు, పి శంకర్ చౌదరి, పి.రాము, భారీ సంఖ్యలో ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## రైల్వేశాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ఎంపీ సీ.ఎం రమేష్

అనకాపల్లి, సెప్టెంబర్ 27 (మనం బ్యూరో):- పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ల నియామకంలో కేంద్ర ప్రభుత్వం పలు కమిటీలను ప్రకటించిన నేపథ్యంలో రైల్వేశాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా బీజేపీ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం.రమేష్ ని నియమిస్తూ గురువారం పార్లమెంట్ సెక్రటేరియట్ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై సీ.ఎం రమేష్ స్పందిస్తూ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ల నియామకంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యత లభించిందని కీలకమైన రైల్వే శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా, ఫైనాన్స్ కమిటీ సభ్యునిగా తనను నియమించినందుకుగాను ప్రధాని నరేంద్ర మోడీ కి, స్పీకర్ ఓం బిర్లా కి, అమిత్ షా కి, జేపీ నడ్డా కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తనను నమ్మి గురుతరమైన బాధ్యతలు అప్పగిస్తూ, ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రోత్సహిస్తున్నందుకు ప్రధాని నరేంద్ర మోడీ కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. అదేవిధంగా అనకాపల్లి జిల్లావ్యాప్తంగా శుభాకాంక్షలు తెలియజేసిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎంవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత తీర్థయాత్ర బస్ యాత్ర పునః ప్రారంభం

**అనకాపల్లి ఎంవిఆర్ ఆఫీస్ నుండి బయలుదేరిన ఉచిత బస్సుయాత్ర**
**ఎం.వి.ఆర్ చూసేందుకు ఆసక్తి చూపిన గ్రామస్తులు**
**ఒక్కొక్కరిని స్వయంగా పరిచయం చేసుకున్న ఎం వి ఆర్**

అనకాపల్లి, సెప్టెంబర్ 28 (మనం ప్రతినిధి):- అనకాపల్లి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి ఎంవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిత్య తీర్థయాత్రలు జోరుగా పునః ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా చోడవరం, నియోజవర్గం కొత్తకోట గ్రామం నుండి ప్రముఖ వ్యాపారవేత్త, ఆధ్యాత్మికుడు ముత్యాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత నిత్య తీర్థ యాత్ర బస్ బయలుదేరింది. ఈ యాత్రను నరసింగరావుపేట ఎం.వి.ఆర్ స్వగృహం నుండి,ఎం.వి.ఆర్ జెండా



ఊపి ప్రారంభించారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయిన సింహాచలం, అన్నవరం, కనకమహాలక్ష్మి అమ్మవార్ల ఆలయ దర్శనములకు యాత్రలో పాల్గొన్న భక్తులకు అవకాశం కలగనున్నది. అలాగే ఈ యాత్రలో పాల్గొన్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి కి కూడా అల్పాహారం ను ట్రస్ట్ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. దానికి తోడు ఎక్కడికక్కడ తాగు నీటి సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎం.వి.ఆర్ కు పూలమాలలు వేసి శాలువా కప్పి గ్రామస్తు లంతా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ యువసేన సభ్యులు, ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన ప్రాంతాల్లో దోమ తెరలు పంపిణీ కార్యక్రమం



దేవరాపల్లి సెప్టెంబర్ 27 (మనం న్యూస్):- మండలంలో గల గిరిజన ప్రాంతాల్లో దోమ తెరలు పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండలంలో గల తామరబ్బ పంచాయతీలో ఉన్న గ్రామాల్లో లోవ ముకుందపురం, బొడ్డపాడు, పాత బొడ్డపాడు, చిన్న సోంపురం, జుత్తాడ పాలెం, పల్లపుకోడాబు, కొండ కొడాబు గిరిజన గ్రామ ప్రజలకు ప్రభుత్వం వారు ప్రతి ఇంటికి దోమతెరలు పంపిణీ కార్యక్రమం జరిగింది. గిరిజన ప్రజలు వర్షాకాలంలో అనేక విష దోమల వలన గిరిజనులు జ్వరాలు బారిన పడకుండా మంచి ఉద్దేశంతో గిరిజనుల ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం దోమ తెరలు పంపిణీ కార్యక్రమం జరిపింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లెక్కల లింగన్న, మరియు సచివాలయ సిబ్బంది రాజా, పూజిత, ఆశ వర్కర్లు పంచాయతీ టీడీపీ నాయకులు ముసలి తమ్మయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ముసలి పైడ్రాజు, శెట్టి మంగరాజు, జె.రాము కథ రాజు ప్రసాదు కూటమి నాయకులు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోడూరు గోపాలపురం రోడ్డు నుండి పీతపాలెం గ్రామానకు తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



అనకాపల్లి సెప్టెంబర్ 27 (మనం బ్యూరో):- మండలంలో కోడూరు గోపాలపురం రోడ్డు నుండి పీతపాలెం గ్రామానకు తారు రోడ్డు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ తో కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద దాదాపు 100 లక్షల రూపాయలు నిధులతో రెండు కిలోమీటర్లు రోడ్డును నిర్మించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పక పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ %౨% ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ,అనకాపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి చిన్ని కృష్ణ, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరం నాయుడు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గొలుగొండ తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన పి శ్రీనివాస్ రావు



గొలుగొండ సెప్టెంబర్ 27, మనం న్యూస్ : గొలుగొండ మండల తహశీల్దార్ గా పి శ్రీనివాస్ రావు శుక్రవారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన కు కార్యాలయ సిబ్బంది అందరూ స్వాగతం పలికారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ బుచ్చియ్యపేట మండలం నుంచి బదిలీ పై ఇక్కడకు రావడం జరిగిందని ,మండలం లో ఉన్న భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.అలాగే మండల సర్వేయర్ గా వి.సత్యనారాయణ బాధ్యతలు చేపట్టారు.

## నేడు మన ఇల్లు- మన గౌరవం కార్యక్రమం

### హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన సదస్సులు- జయప్రదం చేయండి "కొప్పిశెట్టి"

నక్కపల్లి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం "మన ఇల్లు మన గౌరవం" అనే కార్యక్రమం శనివారం ఒక్కరోజే ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని జయప్రదం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర హెూమ్ శాఖ మాత్యులు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో

ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం హౌసింగ్ లబ్ధిదారులకు మన ప్రభుత్వం చేసే మంచి పనిని ప్రజలకు తెలియజేయడం హౌసింగ్ లబ్ధిదారులు వారి యొక్క ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొనుటకు చైతన్య పరచడం కార్యక్రమం పై అవగాహన కల్పించాలని పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు అన్ని గ్రామాల్లో ప్రభుత్వం భరోసాను వారికి తెలియజేసే విషయంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

## నక్కపల్లిలో ఊహించని వర్షం

నక్కపల్లి, సెప్టెంబర్ 27( మనం న్యూస్):-ఊహించిన విధంగా శుక్రవారం తెల్లవారుజాము నుంచి రెండు గంటలపాటు కురిసిన భారీ వర్షానికి అన్నిచోట్ల మీరు చేరి చెరువులు తలపిస్తున్నాయి. ఉదయం 5 గంటల నుంచి 7:00 వరకు పడిన వర్షానికి నక్కపల్లి మండలంలోని పలుచోట్ల పంట పొలాలు నీటిమనగా ఉపమాక జగనన్న కాలనీ చేనేత కాలనీ నీట మునిగింది పైనుంచి వచ్చిన వర్షపు నీరుకి కింది ప్రాంతం అంతా నీటితో నిండిపోయింది. చేరిన నీటి కారణంగా ఉపమాక పెద్ద చెరువు ,రాజీవ్ నగర్ కాలనీ చెరువు ప్రమాద స్థాయిలో కనిపిస్తున్నాయి. ఉపమాక జగనన్న కాలనీ చుట్టూ చేరి నీరు వలన కాలనీవాసులు నాన్న అవస్థలు పడుతున్నారు.



# రాజకీయ చట్రంలో సంక్షేమ హాస్టళ్లు

**పార్టీలకు సేవకులుగా భర్తలు**
**బిడిప్యూటీ ఇన్చార్జ్ లుగా హెచ్ఎంలు భార్యలు**
**ఉత్తర్వులు కాదు..**
**మేడమ్ చెప్పారు సరేనా..!**
**స్వార్థ ప్రయోజనాలకు- అధికారులు బలి**
**ఇవి... గిరిజన సంక్షేమ శాఖలో- లోగుట్టు లొసుగులు**










అల్లూరి జిల్లా సెప్టెంబర్ 27 (మనం బ్యూరో):- పూర్వం రాజులు రాజ్యాలు ఎలా పంచుకున్నారో తెలియదు కానీ గిరిజన సంక్షేమ వసతిగృహాలు మాత్రం ప్రజా ప్రతినిధులు వారికి అనుకూలమైన వ్యక్తులను నియమించుకోవడం పరిపాటిగా మారింది అనే విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికార యంత్రాంగం మాత్రం చేసేది లేక గంగిరెద్దు దోరణి లో తల ఊపుతూ డు డు, బసవన్న పాత్రను పోషిస్తున్నారని అంశం చర్చానీయంగా మారింది. ఈ తరహా విధానం మరి ఎక్కడో కాదు అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాల్లో నెలకొన్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటువంటి అంశాలను ముందుగా పసిగట్టిన ఆ జిల్లా కలెక్టర్ ప్రభుత్వ శాఖల్లో ఎటువంటి డిప్యూటీషన్లు పద్ధతులు పాటించవద్దని సంబంధిత అధికారులకు లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే ! గిరిజన సంక్షేమ శాఖలో మాత్రం శతకోటి దరిద్రానికి అనంతకోటి ఉపాయాలు అనే చందంగా పరిపాలనాపరమైన బదిలీలు ఇన్చార్జిలుగా నియమిస్తూ రాజకీయ నాయకులు మెప్పుకోరే విధంగా వారి సిఫార్సులను శిరసా వహించడం అధికారులకు పరిపాటిగా మారింది అనే విమర్శలు మూట కట్టుకుంటున్నారు. ఇటువంటి అంశాలు చిలికిచిలికి వాన జల్లుగా మారి సరాసరి ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టిన పాడేరు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులకే ఎట్టకేలకు ఎసరు పడింది. దీంతో ఈ జిల్లా అధికారి పోస్టు ఇన్చార్జి పాలనలోకి జారుకుంది ఇంతటి కీలకమైన డిప్యూటీ డైరెక్టర్ ను అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ లో బదిలీ చేయాల్సి వచ్చిందని ఉపాధ్యాయ మేధావి వర్గాలు భావిస్తున్నాయి. పాడేరు నియోజకవర్గంలో ఎవరు పార్టీ సేవకులను వారు కాపాడుకునే పనిలో ప్రజాప్రతినిధులు పడ్డారనే భావన వినిపిస్తుంది. దీనికి సంక్షేమ హాస్టల్ అనే వేదికలుగా చేసుకొని అనుకూల వ్యక్తులకు డిప్యూటీ వార్డులు హెచ్ఎం ఇన్చార్జిలుగా నియమించాలని అధికారంకు సిపాసులు చేస్తున్నారనే విమర్శలు బహిరంగ చర్చగా మారింది. ఇటువంటి రాజకీయ చట్టంలో హాస్టల్ల లోగిళ్ళు నలిగిపోతున్నాయని విమర్శలు కూడా వెలువెత్తుతున్నాయి.దేనికి ఉదాహరణగా జీకే వీధి, చింతపల్లి, కొయ్యూరు మండలాల్లో పలు వసతి గృహాలకు ప్రజాప్రతినిధులు సిఫార్సులు చేసినట్లు బోగట్టా ! జీకే వీధి మండలం రింతాడ బాలికల ఆశ్రమ పాఠశాల విషయానికి వస్తే ఇటీవల ఈ పాఠశాలలో పనిచేస్తున్న పీజీ హెచ్ఎం పదవి విరమణ చేశారు. ఒక ఇన్చార్జి హెచ్ఎం నియామకంలో రాజకీయ నీలి నీడలో అలముకొని ఈ రచ్చబండ సరాసరి ఎవరిని నియమించాలో రాజకీయ నాయకులు నిర్ణయించారా అనేది ఆ మండల నాయకులకు, ఆ జిల్లా అధికారికే ఎరుక ?ఇది ఇలా ఉండగా డిప్యూటీ వార్డెన్ గా పనిచేస్తున్న మెట్రిన్ కు మాత్రం అధికారిక ప్రజా ప్రతినిధి ఆశీస్సులు మాత్రం మెండుగా ఉన్నాయని వాదన కూడా వినిపిస్తుంది. చింతపల్లి మండలం లంబసింగి బాలుర ఆశ్రమ పాఠశాలలో హెచ్ డబ్ల్యు ఓ పోస్టు కాగా ఈయనకు అనారోగ్యం కారణంగా అదే పాఠశాలలో ఎస్జిటిని ఉపాధ్యాయిని సహాయంతో వసతి గృహ నిర్వాహన జరుగుతుందనే విషయం ఆ మండలాధికారునికి తెలుసు అయితే కొంతమంది ప్రజా ప్రతినిధులకు ఈ వార్డెన్ ఉద్యోగం పై కన్ను పడింది.అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ అనే బూచిని అడ్డం పెట్టుకొని ఏకం గా ఒక జిపిఎస్ టీచర్ను తీసుకువచ్చేందుకు ముమ్మర ప్రయత్నాలు జరిగాయి. దీనికి డిడి ఉత్తర్వులలో మాత్రం ఎస్ జి టి గా ఆర్డర్ జారీ చేశారు. ఈ రచ్చబండ కూడా సరాసరి ఎమ్మెల్యే వద్ద జరిగిందన్నడానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ డబ్ల్యు ఓ నే ప్రధాన సాక్షిగా నిలిచారు. ఇకపోతే కొయ్యూరు మండలం రావణా పల్లి గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో డిప్యూటీ వార్డెన్ నియామకం రాజకీయ చట్టంలో అనేక మలుపులు తిరిగింది అనే విషయం ప్రచారంలో ఉంది. ఇదే పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్న ఆమె భర్త రాజకీయ పార్టీకి అనుకూల వ్యక్తిగా ప్రజా ప్రతినిధి ఒకరు ఆమెకే డిప్యూటీ ఇవ్వాలని డిడి కి సిఫార్సు చేసినట్లు బోగట్ట. అయితే రొటేషన్ పద్ధతిలో డిప్యూటీ వార్డెన్ గా ప్రస్తుతం కొనసాగుతున్న ఆమెనే కొనసాగించాలని ఆమెకు ఉన్న మీడియా పలుకుబడితో అడ్డం తగిలినట్లు విశ్వనీయ సమాచారం. ఇలా పలు వసతి గృహాల్లో ఉన్నటువంటి సమస్యలు చెప్పకుండా పోతే , ఏ తీగ మీటిన అవినీతి రాగమే వినిపిస్తుంది. వసతి గృహాల లోగిళ్ళలో రాజకీయ గ్రహణాలు అలుముకున్నాయి అనడానికి ఇదే నిదర్శనంగా చెప్పవచ్చు. అడ్మినిస్ట్రేటివ్ విషయంలో నిబంధనలను అనుసరించి ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గ కుండా అధికారులు, రాజకీయ నాయకులు వసతి గృహాల నిర్వహణలో ప్రోత్సహించే విధంగా చర్యలు చేపట్టినట్లయితే అధికారులు బలికాకుండా ఒకటే గమ్యం అను దిశగా విద్యాభివృద్ధి సంక్షేమం, విద్యార్థుల శ్రేయస్సు కోరిన వారుగా చరిత్రలో మిగిలిపోతారు. ఇటువంటి విషయాలపై ఆ శాఖ ఉన్నతాధికారులు జిల్లా అధికారులు వసతి గృహాలపై ప్రక్షాళన చేసి దర్యాప్తు నిర్వహించినట్లయితే మరిన్ని వాస్తవాలు బహిర్గతం అవుతాయి అని విద్యాధికులు మేధావి వర్గాలు భావిస్తున్నాయి.



# డాక్టర్ జమాల్ ఖాన్ సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శం

చింతూరు, మనం న్యూస్ సెప్టెంబర్ 27: మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం జెకె సిటీ ట్రస్ట్ ,మరోసారి తన ఔదార్యాన్ని ప్రదర్శించింది. మండలంలోని చట్టి గ్రామానికి చెందిన తుర్రం సీతమ్మ అనే గిరిజన మహిళ, ఇటీవలి భారీ వర్షాల కారణంగా తన ఆవాసాన్ని కోల్పోయి తీవ్ర కష్టాల్లో చిక్కుకుంది.గ్రామస్థులు సీతమ్మ పరిస్థితిని గుర్తించి, ఆమెకు చేయూతగా నిలవాలని నిశ్చయించుకొని గ్రామ పెద్దలు జేకే సిటీ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్ గారిని సంప్రదించారు. ఆయన ఎంతో సానుకూలంగా స్పందించి, సీతమ్మ ఇంటి నిర్మాణానికి కావలసిన పది ఇనుప పైపులు మరియు పది సిమెంట్ రేకులను తన ట్రస్ట్ ద్వారా అందించారు. ఇది సీతమ్మ కుటుంబానికి మాత్రమే కాకుండా, సమాజానికి కూడా స్ఫూర్తిదాయకం.

డాక్టర్ జమాల్ ఖాన్ కేవలం వైద్యుడిగా మాత్రమే కాకుండా, ఒక ఉదార మనస్కుడిగా, సమాజానికి అవిశ్రాంతంగా సేవ చేస్తున్న వ్యక్తిగా పేరుగాంచారు. జేకే సిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎన్నో సామాజిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్ద తుర్రం ముత్తయ్య మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, వసతి వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ నిరంతరం సేవలు అందిస్తోంది వారికి మా గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు





ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తుర్రం ముత్తయ్య, జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు ఎస్కే రియాజ్, అజీజ్ తదితరులు పాల్గొని, సీతమ్మకు సహాయం అందించడంలో ముఖ్య పాత్ర పోషించారు

# "వాన వస్తే.. వన్ వే"గా మారిపోతున్న తుమ్మపాల రోడ్డు

**మంచి ప్రభుత్వం లోను ఆర్ అండ్ బి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలా..?**

**భారీ గొయ్యిలు తో ధ్వాంసమైన రోడ్డు**

**కంటికి కనిపించని.. చెవికి వినిపించని ఆర్ అండ్ బి అధికారులు**

**పెద్ద చేపల చెరువును తలపిస్తున్న వైనం...**

**స్థానిక యువకులు, వాహనదారులు, ప్రజలు విజ్ఞప్తి...**





అనకాపల్లి, సెప్టెంబర్ 27 (మనం ప్రతినిధి):- గత రెండు వారాలు గా కురుస్తున్న భారీ వర్షాలు, ఓ మోస్తరు వర్షాలు కు కూడా జిల్లా కేంద్రం అనకాపల్లి పట్టణానికి ముఖ ద్వారం గా ఉన్న తుమ్మపాల మెయిన్ రోడ్డు లో చినబాబు కాలనీ దగ్గర గత నాలుగు ఏళ్ల గా భారీ గొయ్యి ల మాయమై వర్షాలకు పెద్ద చేపల చెరువును తలపిస్తున్న తాత్కాలిక మరమ్మతులు చేసి రహదారి ఆర్ అండ్ బి అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకుండా వాహన దారులకు తీరని సంకటం గా మారిన తుమ్మపాల రోడ్డు ఓ మాదిరి వర్షం వస్తే భారీ గొయ్యి లు ఏర్పడి చెరువు లా మారిపోవడం తో ఈ టూ వే రహదారి కాస్త వాన వస్తే వన్ వే రహదారి గా మారిపోతుంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరు పట్టించుకోని సమస్య తుమ్మపాల భయానాక రహదారి ని మేమున్నామంటు స్థానిక యువకులు ముందుకు వచ్చి ఎవరు పట్టించుకోని భారీ గొయ్యిలు గా మారిన రహదారి సమస్య ను నాగేష్, మిత్ర బృందం కలసి తమ సొంత ఖర్చులు తో ఇటీవల స్థానిక యువకులు శ్రమదానం చేసి క్వారీ బుగ్గి, సిమెంట్ తో భారీ గోయిలకు కొంత వరకు మరమ్మతులు చేశారు. ఈ రోడ్డు లో తరచూ జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, ఎంపీ ఎమ్మెల్యే లు, జిల్లా యంత్రాంగం ఈ దారి వెళ్తూ వస్తున్న ప్రేక్షకులు లాగా 4 ఏళ్ల గా సినిమా చూసినట్లు చూస్తున్నారే తప్ప ప్రజల ప్రధాన సమస్య ను పరిష్కరించలేకపోతున్నారు. ఈ రోడ్డు చాలా ఏళ్ల గా తీరని సమస్యగా తిష్ట వేసుకొని కూర్చుంది. తుమ్మపాల చిన్న బాబు కాలనీ వద్ద ఈ మెయిన్ రోడ్డు భారీ గొయ్యిలతో నీరు నిలిచిపోతుంది. వర్షం పడినప్పుడు ప్రతిసారి స్థానిక యువకులు వాహనదారులు కు, ప్రజలు, ప్రయాణికులు కు ఇబ్బంది లేకుండా సొంత ఖర్చులు తో మోటార్ పెట్టి రోడ్డు మీద నిలిచిపోయిన వర్షపు తొలగించి, వాహనదారులు ప్రమాదాలు బారిన పడకుండా హెచ్చరిక బోర్డు లు పెట్టి మానవత్వం చాటుకుంటున్న నాగేష్, మిత్ర బృందం మనం దినపత్రిక ప్రతినిధి తో మాట్లాడుతూ తరచూ వర్షాలు పడినప్పుడు భారీ గొయ్యిలు ఏర్పడి నిల్వలా నిలిచిపోతున్నా వర్షపు నీరు తొలగించడానికి ఏ నాయకులు స్పందించలేదని ఇది ఇప్పుడు సమస్య కాదని గత నాలుగు సంవత్సరాలు నుంచి ఇదే సమస్య ప్రజలు కు తీరని కష్టం గా నిలిచిపోతుందని గత ప్రభుత్వం ఈ రోడ్డు సమస్య పై స్పందించలేదని ఈ రోడ్డు కోసం ఏ వర్క్ చేయలేదన్నారు. ఇప్పుడు ప్రభుత్వం మారి మంచి ప్రభుత్వం వచ్చిందని ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి తక్షణమే ఈ రోడ్ సమస్య కు శాశ్వత పరిష్కరం చేయాలనీ అధికారులకి, నాయకులకి విన్నమించుకుంటున్నమ్మన్నారు. అయితే ఈ నీరు మోటార్ తో తొడడం, ఈ గోతులన్ని పూడ్చుడం వంటి మంచి పనులు చేస్తున్న నాగేష్ ను కొంతమంది ఈ రోడ్ కాంట్రాక్టు కి తీసుకున్నావా రోడ్డు మీద నీరు తొడడం కాంట్రాక్టు తీసుకున్నవా? అంటూ మానవత్వం లేకుండా హేళన గా మాట్లాడడం బాధిస్తుందని ఇలా ప్రవటించడం వారి విజన్యత, సంస్కారాలకే వదిలేస్తున్నని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు, ప్రజలు స్కూల్ పిల్లలు, ముసలి వాళ్ళు ఇక్కడ భారీ గోతులు ఉన్నాయని తెలియక గొయ్యిలలో పడిపోతుంటే చూస్తూ ఉండలేక రోడ్డు పై వర్షపు నీరు సొంత ఖర్చులు తో మోటర్ పెట్టి తోడుతుంటే ప్రోత్సాహించడం మని తక్కువ చేసి మాట్లాడుతున్న ధర్మాత్ములు ఎవరు ఏమి అనుకున్న సాటివారు ఇబ్బందులకు గురి అయి ప్రమాదాలు బారిన పడకుండా మానవత్వం తో స్పందించడమే తమ కర్తవ్యమని మాకు అదే పని ఎవరు ఏం అనుకున్న ఏం అయినా సరే మా వంతు సాయం చేస్తున్నాం వర్షం పడితే చాలు మా రోడ్ చేపల చేరువు అయిపోతుందని ఈ సమస్య ఎంత తొందరగా క్లియర్ చేస్తే ప్రజలకు, వాహనదారులకు అంత మంచిదని అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి సత్వర చర్యలు చేపట్టాలని నాగేష్, మిత్రబృందం విజ్ఞప్తి చేస్తున్నారు.

# అక్టోబర్ 3నుండి12వరకు శరన్నవరాత్రి మహోత్సవాలు

**అక్టోబర్ 10న అన్నసంతర్పణ**





మధురవాడ సెప్టెంబరు 28 మనం న్యూస్: జీవీఎంసీ 5,7వార్డుల పరిధి స్వతంత్ర నగర్ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ముహూర్తపు రాట ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు వాసుపిల్లి బండియ్య పర్యవేక్షణలో కార్యదర్శి బాలుపాత్రో,శ్వేత, దాది గౌరీశంకర్, బేబీ దంపతులచే శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు పూలఖండం గౌరీప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలతో కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలిచ్చారు.ఈ సందర్బంగా ఆలయ అధ్యక్షులు వాసుపిల్లి బండియ్య,కమిటీ వారు మాట్లాడుతూ ప్రతీ ఏటా లక్ష్మీ దేవి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తూ వచ్చామని,అదేవిధంగా ఈఏడాది కూడా దసరా ఉత్సవాలు అక్టోబర్ 3నుండి12వరకు శరన్నవరాత్రి మహోత్సవాలు, అక్టోబర్ 10న మధ్యాహ్నం భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడానికి అన్నీ ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు.కావున ఈ వేడుకల్లో భక్తులందరు పాల్గొని ఆ దుర్గమ్మ కృపకు పాత్రులు కాగలరనికోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కోశాధికారి కొత్తాల శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రటరీ దాది వెంకటేశ్వరరావు(దిబ్బశ్రీను),ఉప కోశాధికారి దాదిగౌరీశంకర్, అనుపోజు నాగరాజు,బావిశెట్టి జగన్,కరకాని ఈశ్వరరావు, జోగేశ్వరపాత్రో,ఈరోతి అప్పారావు,పోలిమాటి సునీల్, ఉగ్గిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లిని... కాపాడండి...!!

**వర్షం పడితే జలమయమైపోతున్న జిల్లా కేంద్రం**

**అనకాపల్లి పట్టణం - సిపిఎం**

అనకాపల్లి, సెప్టెంబర్ 27 (మనం ప్రతినిధి):- వర్షాలు పడితే అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే అండర్ బ్రిడ్జి, సత్యనారాయణపురం శివారు కాలనీలోను, చోడవరం రోడ్డు జలమయంతో ప్రజలు అనేక ఇక్కట్లకు గురవుతున్నారని సిపిఎం పార్టీ అనకాపల్లి కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. శుక్రవారం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సిపిఎం బృందం పరిశీలన చేసింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ మాట్లాడుతూ అనకాపల్లికి అండర్ డ్రైనేజీ లేకపోవడం వలన, ఉన్న డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో పూడిక పోయిన మట్టి వలన నీరు బైటికి వెళ్లకుండా వర్షం పడితే ఎక్కడికక్కడ నీరు నిలిచి పోవడం వల్ల ప్రజలు ప్రయాణానికి తీవ్ర ఆసౌకర్యం కలుగుతుందని, ఈ సమస్యలును ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చోడవరం రోడ్లో గల రైల్వే అండర్ బ్రిడ్జి వర్షాకాలంలో నిండిపోవడంతో ఈ రహదారి గుండా వాహనాల రాకపోకలు సాగించడానికి అంతారాయం కలుగుతుంది. ఈ వాహనాలు లక్ష్మీదేవి పేట వద్ద రైల్వే బ్రిడ్జి గుండా వెళ్ళవలసి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల దాని నిర్మాణం నిలుసిపఛవడంతో రైల్వే స్టేషన్, స్కూల్స్, హాస్పిటల్, మార్కెట్ తదితర అవసరాల నిమిత్తం అనకాపల్లి వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందు లకు గురవుతున్నారని దీని నిర్మాణాన్ని తక్షణమే చేపట్టా లని కోరారు. ఈ కార్యక్రమంలో కాళ్ళ తేలయ్య బాబు, బోప్పే ఉమా మహేశ్వరరావు, బి.నూక అప్పారావు, దాకారపు శ్రీనివాసరావు, పలక సత్యనారాయణ ఎస్.రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



# కస్పా వీధిలో శ్రీ లక్ష్మీ గణపతి మహోత్సవాల్లో పాల్గొన్న దాడి రత్నాకర్, అచ్యుత దంపతులు

అనకాపల్లి, సెప్టెంబర్ 27 (మనం ప్రతినిధి):- అనకాపల్లి పట్టణంలోని స్థానిక కస్పా వీధిలో శ్రీ లక్ష్మీ గణపతి వినాయక మహోత్సవాల్లో భాగంగా కోటిపల్లి జగబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథున్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి దాడి రత్నాకర్, అచ్యుత దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని దాడి రత్నాకర్ దంపతులు ప్రారంభించి, ప్రజలకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దాడి రత్నాకర్ దంపతులను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి శ్రీను, కమిటీ సభ్యులు రిసు ఆచారి, బిల్లకుర్తి రవి, బీశెట్టి సౌజన్య, పెదపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బక్కన్న పాలెం దివ్యాంగుల ఐటీఐలో విద్యార్థి మృతి

**మృతుడు కైలాస పురం వాసి**

**విచారణ చేస్తున్న పీఎంపాలెం పోలీసులు**

మధురవాడ సెప్టెంబరు 28 మనం న్యూస్ : మధురవాడ సమీపంలోని బక్కన్నపాలెంలోని ఆంధ్ర ప్రదేశ్ విభిన్న ప్రతిభా వంతులు వయో వృద్ధుల శిక్షణా సంస్థ(టీసీపీ) విద్యార్థి దొడ్డి జానకీ రావ్(20) శుక్రవారం ఉదయం మృతి చెందాడు. ఇతడు నివాస ప్రాంతం విశాఖపట్నం కైలాస పురం శాంతి నగర్-1కి చెందిన త్రినాధ్, కుమారుడు దీనికి సంభందించి సహచర విద్యార్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఐటిఐ కార్పెంటర్ ట్రేడ్లో శిక్షణ పొందుతున్నాడు. ఆరోగ్యం బాగులేక పోతే కొద్ది రోజులు క్రితం ఇంటికి వెళ్లి గురువారం మధ్యాహ్నం ఐటిఐకి వచ్చి మధ్యాహ్నం భోజనం కూడా చేసి యదా విధిగా తన దైనందిన కార్యకలాపోల్లో నిమగ్నం అయ్యాడు. సాయంత్రం కూడా ఇతర విద్యార్థులతో కలసి భోజనం చేశాడు. రాత్రి 9గంటలు వరకు సహచర విద్యార్థులతో కలివిడి ఉన్న మృతుడు పడుకున్న కొద్ది సేపటి తర్వాత వాంతి చేసుకున్నాడని. ఉదయం అందరూ నిద్ర లేచినా లెవక పోవడంతో వార్డెన్కి ఫోన్లో సమాచారం ఇచ్చారు. వార్డెన్, ప్రిన్సిపాల్ బాస్కర్ సంఘటన స్థలికి చేరుకుని 108కి సమాచారం ఇవ్వగా ఆ అంబులెన్స్ రావడానికి గంట సమయం పడుతుందని వారు చెప్పడంతో ప్రైవేటు




వాహనంలో కేజీహెచ్కి తరలించారు. వైద్యులు సీపీఆర్ చేసినా ప్రయోజనం లేకపోయిందని. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు.



# దుర్గాలమ్మ ఆలయంలో ఉచిత మెడికల్ క్యాంపు




మధురవాడ సెప్టెంబరు28 మనం న్యూస్ : మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు సమీపంలో ఉన్న దుర్గాలమ్మకి శుక్రవారం సందర్భంగా నిత్య అర్చనలతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనలు జరిపి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు, పార్వతి దంపతులు సహకారముతో ప్రసాదం అమ్మవారికి సమర్పించి అనంతరం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేశారు.స్థానిక ఉడా రోడ్డులో ఉన్న నియో, స్కిన్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఆలయ ప్రాంగణంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ మెడికల్ క్యాంపులో కళ్ల వైద్యులు డా బి.బాలకృష్ణ, చర్మ వ్యాధి వైద్యులు డా సుహాసిని తదితరులు పాల్గొని కళ్లు, చర్మ వ్యాధులు, షుగర్, బిపి వంటి వ్యాధులకు ఉచితంగా తనిఖీ చేశారు. మెడికల్ క్యాంపులో సుమారు వంద మంది పాల్గొని కళ్ళు, చర్మ వ్యాధులు, బిపి షుగర్ వంటి వాటికి తనిఖీ చేయించుకున్నారు. కళ్లకు సంబంధించి ఐ డ్రాప్స్ కొంత మందికి ఉచితంగా ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పి.వి.జి.అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు , కమిటీ సభ్యులు పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, కేశనకుర్తి అప్పారావు , పొట్నూరి హరికృష్ణ, పిల్లా రాజు, బోగవిల్లి రాము,

ముఖ్య సభ్యులు

పిల్లా పోతరాజు, పి.వెంకటరమణ, పిళ్ళా అప్పన్న, యస్.శ్రీను, పిల్లా సూరిపాత్రుడు, గూడేల కామేశ్వరరావు, దుక్క అప్పారావు, పోతిన రాంబాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థిని మరణ సంఘటన పై మేజిస్ట్రేట్ ధర్యాప్తు




అనంతగిరి సెప్టెంబర్ 27 మనం న్యూస్ :ఇటీవలే టోకూరు ఆశ్రమపాఠశాల 7వ తరగతి చదువుతున్న అప్పలకొండ విద్యార్థిని అనారోగ్యంతో మృతి చెందిన సంగతి తెలిసిందే అయితే మరణ సంఘటన



పై శుక్రవారం సాయంత్రం అరకు న్యాయమూర్తి జి స్వర్ణ మరణ సంఘటన పై ధర్యాప్తు లో బాగంగా వసతి గృహంలో సందర్శించి ఆరోగ్య రిజిస్టర్, వసతి గృహ డార్మెట్రి బాత్ రూమ్ లు పరిశీలించారు అనంతరం విద్యార్థులను వ్యక్తిగత పరిశుభ్రంగా అలాగే భోజనానికి ముందు చేతులు సుబ్రాంగా ఉంచాలని సిక్ రూమ్ తో పాటు వసతి గృహం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని వార్డెన్ తో తెలిపారు టోకూరు సర్పంచ్  మొస్య సంఘటనపై వివరణ కోరారు ఎ ఎస్సై వెంకటరావు ప్రధానోపాధ్యాయులు స్వరూపరాణి డెప్యూటీవార్డెన్ శైలజ కుమారి సిబ్బంది పాల్గొన్నారు

## శనివారం సంత ఇకపై కొమ్మాదిలో

**స్థలం పరిశీలించి పోలీసు, జీవీఎంసీ అధికారులు**
**అంతా సహకరించాలని విజ్ఞప్తి...**
**ప్రజాభిప్రాయం మేరకే మార్పు...**
**ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెడుతున్న ట్రాఫిక్,జివిఎంసి...**

మధురవాడ సెప్టెంబరు 28మనం న్యూస్ : దినదిన అభివృద్ధి చెందుతున్న మధురవాడ ప్రాంతంలో ట్రాఫిక్ కష్టాలు కూడా గణనీయంగా పెరుగుతున్నాయి. వీటిని అరికట్టెందుకు ట్రాఫిక్,జోన్ టూ జివిఎంసి అధికారులు ప్రేత్యేక చర్యలు చేపడుతున్నారు.మధురవాడ జోనల్ ఆఫీసు రోడ్డులో నిర్వహింస్తున్న శనివారం వారపు సంతను కొమ్మాది జంక్షన్ నుంచి కొమ్మాది వెళ్లే మాస్టర్ ప్లాన్ రోడ్డులోకి తరలిస్తున్నట్టు జీవీఎంసీ, పోలీసు అధికారులు చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం పోలీసు ఏడీసీపీ కె. ప్రవీణ్కుమార్, పీఎంపాలెం ట్రాఫిక్ సీఐ ఎస్. కాంతారావు, ఎస్ఐలు విజయ్కుమార్, ప్రసాద్, జీవీఎంసీ జోన్-2 కమిషనర్ సింహాచలం, ఏసీపీ షబ్నాన్ శాస్త్రి, ఆర్ఓ శివ ప్రసాద్ తదితరులు సంత తరలిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఇందులో రోడ్డు పక్క కాలీ ప్రదేశాలు, చేపట్ట వలసిన చర్యలుపై ఇరు విభాగాలు అధికారులు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంత హైవే సర్వీసు రోడ్డులో జోనల్ ఆఫీసు ఇతర ముఖ్య మైన సంస్థలు ఉన్న చోట నిర్వహించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురౌతున్న విషయం అందరికీ తెలుసు అన్నారు. తరచూ ట్రాఫిక్ జామ్లు వలన ప్రజలు, వాహన చోదకులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సంతను తరలింపుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. దీనికి అంతా సహకరించాలన్నారు. ప్రజలు, చిల్లర వ్యాపారులకు ఈ మార్పును గుర్తించి ట్రాఫిక్ సమస్యలు తిరేందుకు వారు కూడా బాగస్వాములవ్వాలన్నారు.



## హమాలీల సమస్యలను పరిష్కరించాలి

**హమాలీల మండల అధ్యక్షుడు బి.బలరాం.**

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 27 (మనం న్యూస్): గిరిజన సహకార సంస్థ (జిసిసి) గోదాములో పనిచేస్తున్న హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని హమాలీల మండల అధ్యక్షుడు బి.బలరాం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గల జిసిసి గోదాము ఎదుట శుక్రవారం విదులు బహిష్కరించి హమాలీలు



ఆందోళన చేపట్టారు. ప్రతి నెల పదోవ తేదీలోపు బిల్లులు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని పలు నినాదాలు చేశారు. అనంతరం హమాలీల మండల అధ్యక్షుడు బి.బలరాం మాట్లాడుతూ ఏఐటియుసి అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పండుబాబు ఆదేశాల మేరకు హమాలిల సమస్యలపై ఆందోళన చేపట్టామన్నారు. మండల పరిధిలోని గిరిజన డిఆర్ డిపోలో వసతి గృహంలో నిత్యవసర సరుకులు రవాణాకు నిత్యం పని చేస్తున్న హమాలిలకు కనీస ఉద్యోగ భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలి రేటు అగ్రిమెంట్ చేయాలని, దసరా పండగ ముందు బోనస్ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రూట్ మ్యాప్ లను రద్దు చేయాలన్నారు. హమాలీల న్యాయపరమైన సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు స్పందించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీల కన్వీనర్ సుబ్బారావు, గణేష్, జగబంధు, ప్రసాద్,జగన్నాథం, విశ్వనాథం, లైకోన్ లు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖకు ఐటి కంపెనీలను తీసుకురావాలి

**మంత్రి నారా లోకేష్ కు  బొత్స సురేష్ కుమార్ విజ్ఞప్తి**

విశాఖపట్నం సెప్టెంబర్ 27 మనం న్యూస్: విశాఖను ఐటి హబ్ గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమని బిజెపి నాయకులు బొత్స సురేష్ కుమార్ అన్నారు. విశాఖ పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ని బొత్స సురేష్ కుమార్ మర్యాద



పూర్వకంగా కలిశారు. గతంలో విశాఖలో ఐటి రంగం అభివృద్ధికి తీసుకున్న చర్యలు, ఆప్తా చేసిన సమన్వయ చర్యలు, గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన నష్టం తదితర అంశాలను సురేష్ కుమార్ లోకేష్ కు వివరించారు. పర్యాటకంగా విశేషమైన గుర్తింపు, అన్ని వసతులు వున్న దృష్ట్యా విశాఖకు ఐటి కంపెనీలను తీసుకువచ్చేందుకు ముమ్మర కృషి చేయాలని కోరారు. విశాఖకు ఐటి కంపెనీలు రావడం వల్ల యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు.

## మంత్రి మనోహర్ ను కలిసిన "బోడపాటి"

నక్కపల్లి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి జనసేన పార్టీ పిఏసిఎస్ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ కార్యదర్శి బోడపాటి శివ దత్తు మర్యాదపూర్వకంగా క్యాంప్ కార్యాలయంలో కలిశారు. తనకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో డైరెక్టర్గా బాధ్యతలు చెప్పిన



సందర్భంగా ఆయన కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సమర్థవంతంగా పనిచేసేటట్లు కృషి చేయాలని ఈ సందర్భంగా బోడుపాటికి మనోహర్ సూచించారు. పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్షకు మద్దతుగా 28వ తారీఖున పాయకరావుపేట పాండురంగ దేవస్థానం నుంచి ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు జరిగే 22 కిలోమీటర్లు  పాదయాత్ర వివరాలను మనోహర్ కు శివ దత్తు వివరించారు.

## పెన్షన్ల పంపిణీపై సచివాలయ ఉద్యోగులతో సమీక్ష



నక్కపల్లి, సెప్టెంబర్ 27 (మనం న్యూస్):- అక్టోబర్ ఒకటో తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా పంపిణీ చేస్తున్న పింఛన్లు పంపిణీ విషయమై ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా నూటికి నూరు శాతం పంపిణీ చేసేటట్లు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సచివాల సిబ్బందికి పిలుపునిచ్చారు. పెంచల పంపిణీ విషయమై శుక్రవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. బ్యాంకుల నుంచి సొమ్ము డ్రా చేసే దగ్గర నుంచి పింఛన్దారులకు సొమ్ము అందజేసే వరకు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని ఎండిఓ సూచించారు. గతంలో పంపిణీ విషయం ఏ విధంగా చేసాం ఇంకా కొత్త తరహాలో ఏ విధంగా వేగవంతంగా అందజేయగలరు అనేది ప్రణాళిక ప్రకారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డి సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ మూర్తి ,పంచాయతీ కార్యదర్శులు పివిపి రాజశేఖర్, మజ్జి శ్రీను, నరసింగరావు ,సాయి లక్ష్మి, అప్పలరాజు కిరణ్ తదితరులు ఉన్నారు.

# పైనాపిల్ కాలనీలో దసరా నవరాత్రులు రాట ఉత్సవం

## ముఖ్య అతిథిగా కంచర్ల అచ్యుతరావు

విశాఖపట్నం సెప్టెంబర్ 27 మనం న్యూస్
విశాఖపట్నం పైనాపిల్ కాలనీలో గల జై ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ కాలనీలో జరగబోయే దసరా మహోత్సవాలు భాగంగా ఈరోజు పందిరి రాట మరియు గణపతి హోమాం చేయడం జరిగింది ఇందులో భాగంగా కాలనీకి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఫిల్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సినీ నిర్మాత కంచర్ల అచ్యుత్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఆలయ కమిటీ కాలనీ ప్రజలు యూనిక్ బాయ్స్ స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఉపకారి చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుత రావు మాట్లాడుతూ ఏదైతే దేవీ నవరాత్రుల పది రోజులు జరుగుతున్నాయో దానికి సంబంధించిన పది రోజులు భవానీలకు అన్నదాన కార్యక్రమం, మరియు 14వ తేదీన జరగబోయే వెయ్యి మంది అన్నదాన కార్యక్రమం కూడా.. కంచర్ల అచ్యుత్ రావు గారి ఆధ్వర్యంలో జరుగుతుంది. మా కాలనీ మరియు 13వ వార్డు లో జరిగే ఇలాంటి ఎన్నో కార్యక్రమాలకు ఎల్లవేళలా సహాయం చేస్తూ మా తోడుగా ఉంటూ ముందుండి నడిపిస్తున్న ఉపకార చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుత్ రావురావు కి ధన్యవాదాలు తెలిపారు






## పేద కుటుంబానికి ఆర్థిక సాయం

అలానే కాలనీలో ఉంటున్న క్యాన్సర్ పేషెంట్ ని కూడా పరామర్శించి వాళ్ళ కష్టనష్టాలు తెలుసుకొని వాళ్లకి ప్రతినెల 5000 రూపాయలు సహాయం చేస్తూ హాస్పిటల్ కి సంబంధించిన వివరాలు తెలుసుకొని సలహాలు సూచనలు కూడా ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉపకారి చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ సుధీర్ తో పాటు ఆలయ కమిటీ, గ్రామ కమిటీ, కాలనీ ప్రజలు కాలనీ ప్రెసిడెంట్ లంక గోపాల్ , రాము, మంగరాజు, మాధవి, సురేష్ అన్నపూర్ణ దంపతులు సరస్వతి, నారాయణరావు, రాధా మహమ్మద్, వరహాలు బాబు యూనిక్ బాయ్స్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.




## స్వచ్ఛత హి సేవా కార్యక్రమం పై అవగాహన

నక్కపల్లి సెప్టెంబర్ 27( మనం న్యూస్):- స్వచ్చత సేవాహే కార్యక్రమంపై నక్కపల్లి -కాగిత టోల్ ప్లాజా నిర్వహణ యాజమాన్యం శుక్రవారం మండలంలోని పలుచోట్ల అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. టోల్ ప్లాజా పరిసరాల్లో శుభ్రత పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టిన అనంతరం రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు పలు జాగ్రత్తలు పాటించాలని తల్లిదండ్రులు మాటలు గౌరవించాలని కోరారు. ప్రాణం చాలా విలువైనదని ఆ విలువను గుర్తించి బాధ్యతగా భద్రత విషయంలో ముందడుగు వేసినప్పుడు ఎటువంటి ప్రమాదానికి గురికావాల్సిన అవసరం ఉండదని అన్నారు. చదువులు చదువుకొని సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా స్వచ్చత సేవా కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ నాగేశ్వరరావు, ఏజీఎం శ్రీనివాస్ , సత్తిబాబు, సేఫ్టీ మేనేజర్ అశోక్ రాహుల్, అజయ్ కుమార్ టోల్ ప్లాజా మేనేజర్ కృష్ణ ,ఐఎంటి మేనేజర్ సత్యనారాయణ, పవన్ కుమార్, ప్రేమ్ లు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో మంచి ఆరోగ్యాన్ని పొందగలుగుతామని అన్నారు. రోడ్డు దాటేటప్పుడు నిబంధనలను పాటించాలని పిలుపునిచ్చారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మాట్లాడుతూ నక్కపల్లి- కాగితా టోల్ ప్లాజా యాజమాన్యం ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

## భగత్ సింగ్ జయంతి సందర్భంగా మెగా బ్లడ్ డోనేషన్ క్యాంప్ - ఎస్ఎఫ్ఐ

విశాఖపట్నం సెప్టెంబర్ 27 మనం న్యూస్
యువ కిషోరం షాహిద్ భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఆంధ్రాయునివర్సిటీలోని టి.ఎల్.ఎన్ సభా హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 80 మంది యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.




ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఎల్. జె. నాయుడు గారు మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాద పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించి ఉరికంబమెక్కిన వీర కిషోరం భగత్ సింగ్ ఆశయాలను నేటి యువతరం ముందుకు తీసుకెళ్లాలని, భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో కేంద్ర బి.జె.పి ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతరేకంగా నూతన విద్యా విధానం రద్దు చెయ్యాలని, ఎన్. టి .ఎ ను రద్దు చెయ్యాలని, దేశ వ్యాప్తంగా ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చెయ్యాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ మరియు ప్రభుత్వ రంగ సంస్థల రక్షణకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఎఫ్.ఐ జిల్లా ప్రెసిడెంట్ జి. రాము, యూనివర్సిటీ కమిటీ కార్యదర్శి డి. వెంకటరమణ, కార్యదర్శి ఆర్ హర్షిత్, ఎస్.ఎఫ్.ఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ జి. అజయ్, బి. సాయి కుమార్, జిల్లా నాయకులు అఖిల్, గుణ, నరేష్, సునీల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల శానిటేషన్ కార్మికుల బకాయి వేతనాలు విడుదల చేయాలి

### మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 27 (మనం న్యూస్) : పాఠశాలలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ముంచంగిపుట్టు మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన చేపట్టారు. మండల విద్యాశాఖ అధికారి అందుబాటులో లేకపోవడంతో ఉపాధ్యాయుడు చిట్టపులి రాజుపడాల్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐటియు, గిరిజన సంఘం నాయకులు కొర్ర త్రినాథ్, ఎం ఎం శ్రీను మాట్లాడుతూ.. పాఠశాలలలో శానిటేషన్ కార్మికుల బకాయి వేతనాలు విడుదల చేయాలని, కనీస వేతనం 20వేల రూపాయలు ఇవ్వాలని, శానిటేషన్ సామాగ్రి బూట్లు, యూనిఫామ్ కోసం వేతనలలో కటింగులు ఆపాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు చర్చించేందుకు అక్టోబర్ 7న సమావేశం నిర్వహించడం జరుగుతుందని, సమావేశానికి కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో వి భాస్కర్, శాంతి, గోపాల్, కొండమ్మ, సీతమ్మ, గణపతి తదితరులు పాల్గొన్నారు.





## గర్భిణీ స్త్రీలు,బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

### మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్

నక్కపల్లి సెప్టెంబర్ 27 (మనం న్యూస్):- అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం చిన దొడ్డిగల్లు గ్రామంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఎం.శ్రీవిద్య ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ విచ్చేసి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని, అదే విధంగా బాల సంజీవిని తప్పనిసరిగా తీసుకోవాలని తెలియచేసారు.అలాగే గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పోషకాహారం యొక్క నాణ్యతను పరిశీలించి పలు సూచనలు చేశారు.సర్పంచ్ బొల్లం చంద్రరావు మాట్లాడుతూ రక్తహీనత కలగకుండా గర్భిణీ స్త్రీలు,బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలను వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 24 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం జరిపించి,నలుగురు చిన్నారులకు అన్నప్రాసన జరిపించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారామరాజు,ఎంపీటీసీ తోట సత్తిబాబు,మాజీ సర్పంచ్ వెలగా శ్రీనివాసరావు, నాయకులు నాయుడు, నానాజీ,వెలగా బాబ్జి,అంగన్వాడి సిబ్బంది,ఆశా వర్కర్లు,సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించిన ఎస్సై షరీఫ్

దేవీపట్నం, సెప్టెంబర్27(మనం న్యూస్): మండలంలోని సారా విక్రయం, నాటు సారా తయారీ నిర్మూలన లో భాగంగా దేవీపట్నం ఎస్సై కె. షరీఫ్ సిబ్బందితో కలిసి పలు చోట్ల విస్తృతంగా తనిఖీలు నిర్వహించి అంగులూరు గ్రామ సమీప అటవీ ప్రాంతం లో నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించి పదిహేను లీటర్ల నాటు సారాను,వంద లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి నాటు సారా తయారు చేస్తున్న వ్యక్తిని గుర్తించినట్టు ఎస్సై కె. షరీఫ్ తెలిపారు.అనంతరం అతనిపై కేసు నమోదు చేసి రంపచోడవరం కోర్టులో హాజరు పరచనున్నట్టు తెలిపారు.



